దశ

నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM

సోమవారం 2 06 2025

సంపుటి 1 సంచిక 34

UDYAM / TS-09-0148996

సీజనల్‌తో జాగ్రత్త

- ఆదమరిస్తే రోగాల బారిన పడటం ఖాయం
- దోమలతో చికెన్ గున్యా మలేరియా డెంగ్యూ వంటి రోగాలు
- రోగాల పట్ల అవగాహన పెంచుకొని జాగ్రత్తగా ఉండాలి

రంగారెడ్డి జిల్లా డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ వెంకటేశ్వర్ రావుతో ప్రత్యేక ఇంటర్వ్యూ



దశ , రంగారెడ్డి : ప్రస్తుత పరిస్థితులలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆదా మరిస్తే ప్రజలు రోగాల బారిన పడటం ఖాయమని వైద్యులు సూచిస్తున్నారు. ముఖ్యంగా దోమలతో చికెన్, గున్యా ,మలేరియా ,డెంగ్యూ వంటి పలు రోగాలు సోకే అవకాశం ఉందని వాటిపట్ల స్వీయ నియంత్రణ ముఖ్యమని సూచిస్తున్నారు. రోగాల పట్ల అవగాహన పెంచుకొని జాగ్రత్తగా ఉండాల్సిందేనని జిల్లా వైద్యాధికారులు స్పష్టం చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి అందిన సూచనలను పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైద్యులు స్పష్టం చేస్తున్నారు . ఇందులో భాగంగా రంగారెడ్డి జిల్లా వైద్య శాఖ సీజనల్ వ్యాధుల పట్ల పలు కరపత్రాలు ముద్రించి ప్రజల అవగాహన కల్పించేందుకు పలు సూచనలు చేస్తున్నారు.

డెంగ్యూ మరియు చికున్ గున్యా అంటే ఏమిటి...?

డెంగ్యూ, చికున్ గున్యా వైరస్ కు మందు లేదు డెంగ్యూ వ్యాధికి వ్యాక్సిన్ లేదు నివారణే ముఖ్యం. మైక్రోస్కోపులో కూడా కనిపించిన ఆర్బో వైరస్ అనే సూక్ష్మ క్రిమి వలన వచ్చే జ్వరం. ఇది ఎడిస్ ఈజిప్టి అనే దోమకాటు వలన వ్యాప్తి చెందుతుంది.

డెంగ్యూ జ్వరం ఎందుకు ప్రాణాంతకమైనది?

తీవ్రమైన జ్వరం వచ్చినప్పుడు మనిషి రక్తంలో ప్లేట్లెట్స్ అనే రక్త కణాలు తగ్గిపోతాయి. శరీరంలో వివిధ అవయవాలలో రక్తస్రావం జరగవచ్చు. అందువలన మనిషి మరణించవచ్చు. డెంగ్యూ వచ్చిన రోగిలో రక్తపోటు పడిపోయి ప్రాణాంతకమవ్వచ్చు.

డెంగ్యూ మరియు చికున్గున్యా లక్షణాలు : ఆకాస్మాత్తుగా తీవ్రమైన జ్వరం రావడం * తీవ్రమైన తలనొప్పి కళ్ళ వెనుక భాగంలో తీవ్రమైన నొప్పి, * కండరాలు, కీళ్ళనొప్పులు ఆకలి మందగించడం శరీరం మీద దద్దుర్లు రావడం వికారం, వాంతులు. చికున్‌గున్యాలో జాయింట్

..మిగతా 2వ పేజీలో ➔

ఎన్జీవో సంస్థలు సహకరించాలి

పోలీస్ శాఖకు ఎన్జీవో సంస్థలు సహకరించాలని, ఎన్జీవో సంస్థల సేవా కార్యక్రమాలకు తమ సహకారం ఉంటుందని వనస్థలిపురం సీఐ మహేశ్ పేర్కొన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ మహేశ్ కు ఆదివారం వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

2

అనాథ విద్యార్థులను ఆదుకుంటా..

తెలంగాణ రాష్ట్ర డెయిరీ అభివృద్ధి సహకార సమాఖ్య (విజయ డైరీ) అధ్వర్యంలో ప్రపంచ పాల దినోత్సవ వేడుకలు ఆదివారం ఎల్బీనగర్ లోని అనాథ విద్యార్థి గృహంలో జరిగాయి. ఈ సందర్భంగా డెయిరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి మాట్లాడుతూ... అనాథ గృహం విద్యార్థులకు ప్రతి రోజూ 12 లీటర్ల విజయ పాలను ఒక సంవత్సరం వరకు ఉచితంగా ఇస్తామన్నారు.

2

ఘనంగా పటేల్ రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలు

సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆదివారం పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అభిమానులు నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

2

నలుగురు పోలీసు సిబ్బందికి రాష్ట్ర స్థాయి పోలీసు సేవా పతకాలు.

దశ , సూర్యాపేట : 2025 సంవత్సరం జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిభ అవార్డు నందు సూర్యాపేట జిల్లా పోలీసులకు పోలీసు సేవా పతకాలు వచ్చాయి. సాగర్ రావు, హెడ్ కానిస్టేబుల్, కోదాడ టౌన్ పోలీస్ స్టేషన్. వెంకటరమణ, హెడ్ కానిస్టేబుల్, కోదాడ టౌన్ పోలీస్ స్టేషన్. లింగయ్య AR హెడ్ కానిస్టేబుల్, సూర్యాపేట జిల్లా ఆర్మ్డ్ పోలీస్ విభాగం. నాగమోహన్, AR కానిస్టేబుల్, సూర్యాపేట జిల్లా ఆర్మ్డ్ పోలీస్ విభాగం. అవార్డు పొందిన సిబ్బందికి జిల్లా ఎస్పీ నరసింహ శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

విజయవంతంగా తిరంగా ర్యాలీ

దశ, పెద్ద అంబర్పేట: రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్పేట మున్సిపాలిటీలో ఆదివారం మేము సైతం తిరంగా ర్యాలీ కార్యక్రమాన్ని బిజెపి నాయకులు ఘనంగా చేపట్టారు. మున్సిపాలిటీలోని పలు వీధుల్లో ర్యాలీ నిర్వహిస్తూ దేశం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఆపరేషన్ సింధూర్ విజయవంతం చేసిన భారతదేశ సైనిక శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర జవాన్లకు మద్దతుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ తో పాటు బిజెపి నాయకులు గంట ప్రభాకర్ రెడ్డి తో పాటు బీజేపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఉద్యమకారుడు అద్దంకి దయాకర్‌ను మంత్రిని చేయాలి

గజ్జెల కాంతం, పిడమర్తి రవి

దశ , హైద్రాబాద్ : తెలంగాణ ఉద్యమకారుల కోటాలో తెలంగాణ ఉద్యమకారుడు అద్దంకి దయాకర్ కు,మాదిగ సామాజిక వర్గం నుండి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కు మంత్రివర్గం లో స్థానం కల్పించాలని తెలంగాణ ప్రజాసంఘాల జె ఏ సి రాష్ట్ర చైర్మన్ గజ్జెల కాంతం మరియు ఓ యు జె ఏ సి రాష్ట్ర చైర్మన్ పిడమర్తి రవి విజ్ఞప్తి చేసారు. ఆదివారం తెలంగాణ ఉద్యమ కారుల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా గజ్జెల కాంతం మాట్లడుతూ తెలంగాణ రాష్ట్రంలో 70 శాతం ఉన్న మాదిగలకు రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణ లో మాదిగ సామాజిక వర్గానికి చెందిన విద్యావంతులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కు అవకాసం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూనే, అద్దంకి దయాకర్ కు మంత్రివర్గంలో చోటు కల్పించి తెలంగాణ ఉద్యమకారులను గౌరవించాలని సీఎం రేవంత్ రెడ్డి గారికి మరియు కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ కు విజ్ఞప్తి చేసారు.డాక్టర్ పిడమర్తి రవి మాట్లడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమం చేసిన తెలంగాణ ఉద్యమ కారులకు 250 గజాల ఇంటి స్థలము ఇళ్లు కట్టుకొనుటకు 25 లక్షల రూపాయలు ను అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

పట్టణాభివృద్ధి లక్ష్యంగా నిర్మాణ పనులు: ఎమ్మెల్యే సంజయ్

దశ , జగిత్యాల: జగిత్యాల పట్టణాభివృద్ధి లక్ష్యంగా ఆయా వార్డులలోపలు అభివృద్ధిపనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. ఆదివారం పట్టణంలోని 29 వ వార్డులో ఈద్గా వద్ద రూ.15 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణం ,దగ్గులమ్మ ఆలయం దగ్గర రూ. 21 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా సంజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారం, అండతో జగిత్యాల సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్నానని తెలిపారు.పట్టణంలో రహదారులు,పార్కులు,మార్కెట్ లు,ఓపెన్ జిమ్ లు,డివైడర్ లు,విద్య,వైద్య సదుపాయల్లో అభివృద్ధి చేశామని అన్నారు. గాంధీనగర్ నుండి చల్ గల్ వరకు రూ.18 కోట్ల తో బ్లాక్ స్పాట్ రోడ్డు మంజూరు

అయిందని,29 వ వార్డులో దాదాపు రూ. 1 కోటి 50 లక్షలతో పనులు చేశామని అన్నారు.త్వరలోనే చేపట్టే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు నిధులు మంజూరు కోసం,కేంద్ర మంత్రులను సైతం కలవడం జరిగిందని పేర్కొన్నారు. ముదిరాజ్ లు,ముస్లింలు ఉండే ప్రాంతం ఐకమత్యం తో ఉండే ప్రాంతం 29వ వార్డు ప్రజలని కొనియాడారు.రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితమని, అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని ఎమ్మెల్యే అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన ,డి.ఇ వరుణ్,ఏ.ఈ శరన్,మాజీ కౌన్సిలర్ పంబల రాము, బాలే శంకర్,దుమాల రాజ్ కుమార్,మాజీ కౌన్సిలర్ తోట మల్లికార్జున్, రాజాక్,ముకీద్, కుసర్, పటేల్ జనపురం రాజేందర్ ,జంగిలి బాబు, లింగం ,భీమయ్య ,పెద్దక్క, నరసవ్వ, లచ్చక ,జయ, రమ్య, గంగు,గిరి,మహేష్,రవి శంకర్,రాజు,మాజీ కౌన్సిలర్లు ,పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ

దశ, హైద్రాబాద్: ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ని జూబ్లీహిల్స్ నివాసంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా దేశ అత్యున్నత పౌర పురస్కారాల్లో ఒకటైన పద్మశ్రీ అందుకున్న నేపథ్యంలో మంద కృష్ణ తమ ఆనందాన్ని ముఖ్యమంత్రి తో పంచుకున్నారు. సామాజిక న్యాయం కోసం మంద కృష్ణ మాదిగ చేస్తున్న కృషిని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా మరోసారి ప్రశంసించారు.

మిస్ వరల్డ్ 2025 విజేతగా ఓపల్ సుచతా

దశ , హైద్రాబాద్ : మిస్ వరల్డ్ 2025 పోటీ విజయవంతంగా ముగిసింది. ఈ ఏడాది పోటీ విజేతగా థాయ్‌లాండ్‌కు చెందిన ఓపల్ సుచతా చుయాంగ్‌శ్రీ ఎంపికయ్యారు. ఈ పోటీ 2025 మే 31న తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్‌లోని హైటెక్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో జరిగింది. **ఫస్ట్ రన్నర్‌అప్:** హాసెట్ డెరెజె అడ్మస్సు (ఇథియోపియా); **సెకండ్ రన్నర్‌అప్:** మాజా క్లాజ్జా (పోలాండ్); **థర్డ్ రన్నర్‌అప్:** ఔరెలీ జోయాకిమ్ (మార్టినిక్)

నాలాల్లో వరద సాఫీగా సాగాలి

అధికారులను ఆదేశించిన హైడ్రా కమిషనర్

దశ, రంగారెడ్డి : వర్షాకాలం ముందుగానే ప్రారంభం అయ్యింది. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో వరద ముంచెత్తుతోంది. నాలాల నుంచి వరద నీరు సాఫీగా సాగడంలేదు. తేలిక పాటి వర్షాలకే పరిస్థితి ఇలా ఉంటే.. కుండ పోత వర్షాలకు నానా అవస్థలు పడాల్సి ఉంటుంది. ఈ సమస్య నుంచి గట్టెక్కడానికి ఏం చేద్దాం'' అని హైడ్రా కమిషనర్ ఏ వీ రంగనాథ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇరిగేషన్, జీహెచ్ ఎంసీ, మున్సిపల్ శాఖలలో నాలాల విభాగానికి చెందిన ఇంజినీరింగ్ అధికారులతో హైడ్రా కార్యాలయంలో శనివారం చర్చించారు. వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలు, రహదారులు మునిగిపోకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన విషయాన్ని కమిషనర్ గుర్తు చేశారు. ఈ క్రమంలో అందరూ

..మిగతా 2వ పేజీలో ➔

దశ
నిజం.. నిర్భయంగా..

అనాథ విద్యార్థులను అన్ని రకాలుగా ఆదుకుంటా..

అనాథ విద్యార్థి గృహం విద్యార్థులకు ఏడాది పాడవునా విజయ డెయిరీ పాలు ఇస్తాం: విజయ డెయిరీ చైర్మన్ అమిత్ రెడ్డి

దశ, ఎల్బీనగర్ : తెలంగాణ రాష్ట్ర డెయిరీ అభివృద్ధి సహకార సమాఖ్య (విజయ డైరీ) అధ్వర్యంలో ప్రపంచ పాల దినోత్సవ వేడుకలు ఆదివారం ఎల్బీనగర్ లోని అనాథ విద్యార్థి గృహంలో జరిగాయి. ఈ సందర్భంగా డెయిరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి మాట్లాడుతూ... అనాథ గృహం విద్యార్థులకు ప్రతి రోజూ 12 లీటర్ల విజయ పాలను ఒక సంవత్సరం వరకు ఉచితంగా ఇస్తామన్నారు. ఇందులో భాగంగా విజయ పాలను అనాథ విద్యార్థి గృహం అధ్యక్షుడు మార్గం రాజేష్ సమక్షంలో విద్యార్థులకు అందజేశారు. విజయ పాల ఉత్పత్తులను సైతం విద్యార్థులకు అందచేశారు. అనాథ విద్యార్థి గృహం ఒక అద్భుత ఆశ్రమమని, ప్రవేశం పొందిన ప్రతి విద్యార్థికి బంగారు భవిష్యత్తు కల్పిస్తున్నారని అభినందించారు. పిల్లలు ఆరోగ్యంగా, బలంగా ఉండాలని అందుకే మా వంతుగా విజయ పాలు, లస్సీ, స్వీట్లను ప్రతి రోజూ విద్యార్థులకు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో గృహ చైర్మన్ శశిమోహన్, జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్, విజయ డెయిరీ ఎండీ చంద్రశేఖర్ రెడ్డి, జనరల్ మేనేజర్లు మధుసూదన్ రావు, మల్లికార్జునరావు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పోలీస్ సేవ పథకముకి ఎంపికైన చిల్పకుంట్ల వాసి

హైదరాబాద్ లో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గా అంజపల్లి నాగమల్లు

దశ, రంగారెడ్డి : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పోలీస్ శాఖ ప్రకటించిన అవార్డులలో నూతనకల్ మండలం చిల్పకుంట్ల గ్రామానికి చెందిన అంజపల్లి నాగమల్లు హైదరాబాద్ సిటీ పోలీస్ ట్రాఫిక్ విభాగం లో ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్నారు, విధినిర్వహణలో తన సేవలను గుర్తించి "సేవ పథకము" ప్రకటించింది, రోడ్డు ప్రమాదాబాధితులను హాస్పిటల్ కి చేర్చి సేవలు అందించడం, హైదరాబాద్ వరదల సమయంలో ప్రజలకు రక్షించడం, కరోనా సమయంలో వేలాది మందికి అన్నదానం చేయడం, ప్రజా అవగాహనా పాటలు స్వయంగా రాసి పాడుతూ ప్రజలను చైతన్యం చేస్తూ నీతి నిజాయితీగా విధులు నిర్వహించినదుకు అతనికి ఈ అవార్డు ను ప్రకటించడం పట్ల మిత్రులు, ప్రజలు అభినందనలు తెలిపారు.

పోలీస్ శాఖకు ఎన్జీవో సంస్థలు సహకరించాలి

వనస్థలిపురం సీఐ మహేశ్

దశ, ఎల్బీనగర్ : పోలీస్ శాఖకు ఎన్జీవో సంస్థలు సహకరించాలని, ఎన్జీవో సంస్థల సేవా కార్యక్రమాలకు తమ సహకారం ఉంటుందని వనస్థలిపురం సీఐ మహేశ్ పేర్కొన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ మహేశ్ కు ఆదివారం వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మహేశ్ మాట్లాడుతూ.. స్వచ్ఛంద సంస్థల సేవల కారణంగానే సమాజం ఇంకా మనుగడ సాగిస్తుందన్నారు. పోలీస్ శాఖకు శాఖకు ఎన్జీవోల సహకారం కూడా చాలా అవసరం అని, మీరు చేపట్టే ప్రతి సామాజిక కార్యక్రమాలకు తన వంతు తోడ్పాటు ఉంటుందన్నారు. కార్యక్రమంలో జాగృతి అభ్యుదయ సంఘం, సీఎస్సీఈపీ, మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్, లయన్స్ క్లబ్ వనస్థలిపురం, వనస్థలి పెయింటర్స్ యూనియన్ సంస్థల ప్రతినిధులు భావన శ్రీనివాస్, సన్ని హెరాక్లిస్, చేపూరి శంకర్, నంద కిశోర్, మెండెం లక్ష్మణ్, గోపాల్ దాస్ రాము, శ్రీ రంగనాథ్, యాదా రామలింగేశ్వరరావు, మంగపతిరావు, దేవ, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలి మెడలోంచి పుస్తెలతాడు అపహరణ

సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఏసిపి రాజు

దశ, ఇబ్రహీంపట్నం: రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న ఓ వృద్ధురాలి మెడలోంచి బంగారు పుస్తెలతాడును గుర్తు తెలియని దుండగుడు అపహరించాడు. ఈ ఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా, మంచాల మండలం, నోముల గ్రామానికి చెందిన మదరమోని లక్ష్మమ్మ (70), ఇబ్రహీంపట్నం కూరగాయల మార్కెట్ లో ఆకుకూరలు అమ్ముతూ జీవనం సాగిస్తుంది. ఎప్పటిలాగానే ఆదివారం ఉదయం ఆకుకూరలు విక్రయించి, మంచాల రోడ్డులో బస్టాండ్ కు బయలుదేరింది. ఆమె నడుచుకుంటూ వెళ్లే క్రమంలో గుర్తుతెలియని దుండగుడు ఆమెను వెంబడించి మెడలోంచి సుమారు 4 తులాల పుస్తెలతాడును అపహరించి అక్కడి నుంచి ఊడయించాడు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం ఏసిపి కేపివి రాజు, సీ.ఐ జగదీష్, పోలీసు సిబ్బందితో కలిసి చోరి జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. కేసు దర్యాప్తులో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గౌరవ పురస్కారం

❖ త్వరలో బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంగ్లీష్ భాష పై ప్రత్యేక శిక్షణ

❖ బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి

దశ, ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మండలం, ఉప్పరిగూడ గ్రామంలోని కేఎంఆర్ ఫంక్షన్ హాల్లో ఆదివారం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గౌరవ పురస్కారం అందజేశారు. బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అకాడమిక్ ఎక్సలెన్స్ అవార్డ్ 2025 కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైదరాబాద్ డిఆర్ఓ వెంకటాచారి, యాచారం ఎంపీడీవో నరేందర్ రెడ్డి, ద మిషన్ ఫౌండర్, చైర్మన్ ఏడుకొండలు హాజరై, బూడిద రాంరెడ్డితో కలిసి విద్యార్థిని,విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో 10వ తరగతి, ఇంటర్, ఎంసెట్ లలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 120 మంది విద్యార్థిని,విద్యార్థులలో మొదటి ర్యాంక్ పొందిన 60 మందికి రూ.10 వేలు, రెండవ ర్యాంక్ పొందిన 60 మందికి రూ.5 వేల చొప్పున నగదు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డిఆర్ఓ వెంకటాచారి మాట్లాడుతూ.. తన సొంత ఖర్చులతో బిఆర్ఆర్ ఫౌండేషన్ వారు ఇంత చక్కటి కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని కొనియాడారు.

అనంతరం బూడిద రాంరెడ్డి మాట్లాడుతూ.. ప్రతి వ్యక్తికి విద్య ద్వారానే విలువ లభిస్తుందని, వివేకాన్ని పెంచుతుందన్నారు. అనంతరం బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి ని ఘనంగా సన్మా నించారు. కార్యక్రమానికి ప్రభుత్వ పాఠశాలల ప్రధా నోపాధ్యాయులు, ఉప్పరిగూడ మాజీ ఉపసర్పంచ్ బూడిద నర్సింహారెడ్డి, గ్రామస్తులు పోరెడ్డి సురేందర్ రెడ్డి, మడుపు గోపాల్, బోసుపల్లి నందకుమార్, మోహన్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్

టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

పటేల్ రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలు

దశ , సూర్యాపేట : సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆదివారం పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమంలో అభిమానులు నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఖమ్మం రోడ్ లో ఒంద్రుగొండ గిరిదుర్గం అభివృద్ధి చైర్మన్ డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం,కొత్త బస్టాండ్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు షారుక్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఏరియా హాస్పిటల్ లో పేషెంట్లకు పండ్ల పంపిణీ నిర్వహించారు.అయన నివాసం వద్ద అభిమానులు కుటుంబ సభ్యుల మధ్య రక్తదాన శిబిరం భారీ ఎత్తున కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డిపర్యాటకకార్పొరేషన్చైర్మన్మాట్లాడుతూ నా జన్మదినం అంటే కేవలం ఉత్సవాలే కాదు సేవా కార్యక్రమాలు జరపడంలోకూడా మేము ముందుంటామని తెలియజేసిన కాంగ్రెస్ కార్యకర్తలకు నా అభిమానులకు శిరస్సు వంచి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ గా మొదటి నా బర్త్ డే ని ఇంత ఘనంగా నిర్వహించిన అందరికీ జీవితకాలం రుణపడి ఉంటాను అన్నారు.

నాలాల్లో వరద సాఫీగా సాగాలి

మొదటి పేజీ తరువాయి..

అప్రమత్తంగా ఉండి సమస్య పరిష్కరానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.

సమస్య ఉంటే చెప్పండి ..

నాలాల సమస్య తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని.. ఎక్కడైనా సమస్య ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సూచించారు. నాలాల ఆక్రమణలో నివాసాలుంటే పరిష్కార మార్గాలు చూద్దాం.. ఇతర కట్టడాలుంటే తొలగించాల్సినవసరం ఉందన్నారు. క్షేత్ర స్థాయిలో మీకేమైనా ఇబ్బందులుంటే నేరుగా సమాచారం ఇస్తే తాము చర్యలు తీసుకుంటామన్నారు. ప్రాంతాలవారీ నాలాల సమస్యలను గుర్తించాలి.. మీరంతా స్పష్టమైన అవగాహనతో ఉంటే.. సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. చెరువుల పునరుద్ధరణతో పాటు.. నాలాల పరిరక్షణకు ప్రభుత్వం చాలా ప్రాధాన్యతనిస్తోందని.. ఆ క్రమంలోనే కబ్జాల నివారణపై హైడ్రా దృష్టి పెట్టిందన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ చెప్పారు. నాలాలు కుంచించుకుపోవడం.. మధ్యలో ఆటంకాలు ఏర్పడినా, ఆక్రమణలకు పాల్పడినా ఆ వివరాలివ్వాలని కోరారు. ఇందుకు సంబంధించిన నివేదిక రూపొందించాలని సూచించారు.

చెత్త పేరుకుపోకుండా..

కల్వర్టుల వద్ద చెత్త పేరుకుపోతోంది. ఆ చెత్తను తొలగించడంలో నిర్లక్ష్యమే వరద ముప్పునకు ప్రధాన కారణంగా ఉందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పేర్కొన్నారు. మలక్‌పేట వద్ద మ్యాన్ హోళ్ల నుంచి వరద పోటెత్తడానికి ఇదే కారణమన్నారు. చెత్త తొలగించే పనులు సాఫీగా సాగుతున్నాయా లేదా అనేది పర్యవేక్షించాలని సూచించారు. నాలాల్లో చెత్త, నిర్మాణ వ్యర్థాలు వేసిన వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలి. సమాచారం ఇస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. హైడ్రా పోలీసు స్టేషన్‌లో వారిపై కేసులు పెట్టి విచారిస్తామన్నారు. ఈ ఏడాది నగరానికి వరద ముప్పు లేకుండా అందరూ సమన్వయంతో కలిసి పని చేయాలని హైడ్రా కమిషనర్ సూచించారు.

సీజనల్‌తో జాగ్రత్త

మొదటి పేజీ తరువాయి..

పెయిన్స్ ఉంటాయి.

డెంగ్యూ జ్వరంలో ప్రాణాంతర రక్తస్రావం దాని లక్షణాలు:

- పైన చెప్పిన డెంగ్యూ జ్వర లక్షణాలు మరియు తీవ్రమైన కడుపునొప్పి
- మనిషి చల్లబడిపోవడం, పాలిపోయినట్లు ఉండటం.
- వాంతులు, నిద్రలేమి, అధిక దాహం, నాడి బలహీనంగా ఉండటం.
- శ్వాస కష్టంగా ఉండటం, పిల్లల్లో ఎప్పుడూ ఏడుస్తూ ఉండటం,
- పై లక్షణాలు గమనిస్తే వెంటనే డాక్టరును సంప్రదించాలి.

డెంగ్యూ జ్వర బాధితులు ఎవరు?

- వ్యాధికారక దోమలు కుట్టిన ప్రతి మనిషీ బాధితుడే. వ్యాధి వచ్చే అవకాశం పిల్లల్లో ఎక్కువగా ఉంది.
- ఇది నల్లటి శరీరంతోటి తెల్లని చారలు కలిగి ఉంటుంది.
- డెంగ్యూ మరియు చికున్గున్యా దోమ గురించి.
- దీనిని టైగర్ దోమ అని కూడా అంటారు. ఇది పగటిపూట కుడుతుంది. ఎక్కువగా ఉదయం, మధ్యాహ్నం కుడుతుంది.
- ఈ దోమలు చల్లగా, చీకటిగా ఉండే ప్రదేశాలలో, నీరు నిలువ ఉండే ప్రదేశాలలో, మంచినీటిలో వృద్ధి చెందుతాయి. (ఎక్కువగా ఇంటి పరిసరాలలో). ఈ దోమ పగటి పూట మాత్రమే కుడుతుంది. కనుక స్కూలు పిల్లలు, ఉపాధ్యాయులు స్కూలు పరిసరాలు శుభ్రంగా ఉండునట్లు చేయాలి.

దోమల నివారణ చర్యలు

దోమలు అన్ని రకాల నీటి నిల్వల్లోను గ్రుడ్లుపెట్టి, పెద్దవైనాక యిండ్లలోనికి ప్రవేశించి రక్తం పీలుస్తాయి. తద్వారా మలేరియా, డెంగ్యూ, మెదడువాపు, బోదవ్యాధి, చికున్గున్యా యితర విష జ్వరాలు వ్యాప్తి చేస్తాయి. దోమలు పెరుగు ప్రదేశాలను గుర్తించడం, వాటిని తొలగించడం దోమ కాటుకు గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు, క్రింది తెలిపిన చర్యలను చేపట్టడం వలన దోమలను నియంత్రించవచ్చును.

ఇండ్లలో నీరు నింపుకునే పాత్రలను వారానికి ఒకసారి ఖాళీ చేసి ఆరబెట్టి, మళ్ళీ నింపుకొనేలా చూడటం. (ఫ్రైడే డ్రైడే). పనికిరాని గుంటలను, లోతట్టు ప్రదేశాలను, వాడని బావులను పూడ్చి నీరు నిల్వ కాకుండా చూడటం.

- చెత్త, చెదారం మురుగు కాల్వల్లో చేరకుండా ఏర్పాట్లు చేయటం.
- మురుగు కాల్వలు (మోరీలు) పూడిక తీసి నీరు పారేలా చూడటం.
- కంప చెట్లను, పిచ్చి మొక్కలను తొలగించటం. మరుగుదొడ్ల గాలి గొట్టాలకు (వెంట్ పైప్) మెష్ కట్టించటం. అన్ని రకాల నీటి నిల్వల్లో వారానికి ఒకసారి దోమల పిల్లల నియంత్రణ మందులు చల్లటం. వారానికి ఒకసారి, సాయంత్రం సమయాల్లో పొగవదలటం (ఫాగింగ్). పెంట కుప్పలను, చెత్తచెదారాన్ని తరచూ తొలగిస్తూ పరిసరాల పారిశుద్ధ్యం పాటించటం. చెరువులు, బావులు, పెద్ద పెద్ద నీటి మడుగుల్లో "గంబూసియా" చేపలు పెంచటం.

చెరువులు, కాల్వలు యితర నీటి మడుగుల్లో పెరిగే గుర్రపు డెక్క, తూటుకాడ యితర మొక్కలను తొలగించటం.

ఇండ్లలో, ఆవరణలోని పనికిరాని వస్తువులను పరిశీలించి, నీరు నిల్వ కాకుండా వాటిని తొలగింపచేయటం.

గ్రామ పంచాయితీలకు సూచనలు

దోమలను పిల్లదశలో, పెద్ద దశలో చంపుటకు క్రింద తెలిపిన క్రిమి సంహారక మందులను, పద్ధతులను ఉపయోగించాలి. దోమ పిల్లల నియంత్రణకు 5 మిల్లీ లీటర్ల "టెమిఫాస్" 50% ఇ.సి. మందును 10 లీటర్ల నీటిలో కలిపి, ఆ ద్రావణాన్ని దోమలు పెరుగుటకు అవకాశమున్న నీళ్ళల్లో 500 మీటర్లు (అర కిలోమీటరు) దూరం వరకు చల్లాలి. మురుగు కాల్వలు, వర్షపు నీటి గుంటలు, బోరు, నల్లాల వద్ద ఉండే నీటి గుంటలు, సంపులు, డ్రమ్ములు, తొట్టెలు యితర రకాల నీటి నిల్వల్లో స్ప్రే చేయాలి. వారానికి కసారి కంప్రెషన్ / నాప్సిక్ (డబ్బా) స్ప్రేయర్ ఉపయోగించి చల్లాలి. త్రాగునీళ్ళలో ఈ మందు కలపరాదు. పెద్ద దోమలు నియంత్రణకు 500 మిల్లీ లీటర్ల (అర లీటరు) "మలాథియాన్ టెక్నికల్" మందును 10 లీటర్ల డీజిల్ కలిపి ఉదయం, సాయంత్రం (దోమలు బయట తిరిగే సమయాల్లో) పొగ వదలాలి. ఫాగింగ్ యంత్రం ఉపయోగించి వారానికి ఒకసారి పొగ వదిలితే దోమలు తగ్గే అవకాశం ఉంది. పొగ వదిలేటప్పుడు గాలి వాటాన్ని గమనించి ఇండ్లలోనికి పొగ వెళ్ళేలా చూడాలి. ఇండ్ల తలుపులు, కిటికీలు తెరిచి ఉండేలా ముందుగా తెలియపర్చాలి.

జాగ్రత్తలు...

తినుబండారాలపై, ఆహార పదార్థాలపై పడకుంగా చూడాలి. పిల్లలకు అందుబాటులోలేకుండా జాగ్రత్తవహించాలి. వీటిని కలిపేటప్పుడు, చల్లేటప్పుడు శరీరంపై పడకుండా చూడాలి. పొగ వదిలేటప్పుడు పిల్లలను మెషీన్కు (యంత్రానికి), పొగకు దూరంగా ఉంచాలి. సూచించబడిన మోతాదుకు మించి వాడరాదు. ఏదైనా అపాయం కలిగితే వెంటనే అందుబాటులోని వైద్యుని సంప్రదించాలి.

రోగాల పట్ల అవగాహన పెంచుకొని జాగ్రత్తగా ఉండాలి

నీజనల్ వ్యాధుల పట్ల ప్రవక్తంగా ఉండాలని రోగాల పట్ల అవగాహన పెంచుకొని జాగ్రత్తలు వహించాలని రంగారెడ్డి జిల్లా డిఎం అండ్ డి హెచ్ ఓ డాక్టర్ వెంకటేశ్వరరావు స్పష్టం చేస్తున్నారు. చికెన్ గునియా డెంగ్యూకు వైరస్ కు మందు లేదని డెంగ్యూ వ్యాధికి అసలు వ్యాక్సినే లేదని నివారణ ముఖ్యమని స్పష్టం చేస్తున్నారు. మైక్రోస్కోప్ లో కనిపించే ఆర్బో వైరస్ అనే సూక్ష్మ వలన జ్వరాలు వచ్చే అవకాశం ఉందని ఇది ఎడిస్ ఈజిప్టు అనే దోమ కాటు వల్ల వ్యాప్తి చెందుతుందన్నారు. డెంగ్యూ సోకితే మంచి రక్తంలో ప్లేట్లెట్స్ అనే రక్త కణాలు తగ్గిపోతూ రక్తస్రావం జరుగుతుందని వీటి పట్ల ప్రజల అవగాహన పెంచుకొని జాగ్రత్తగా ఉండాలని స్పష్టం చేస్తున్నారు.

—— డాక్టర్ వెంకటేశ్వర్ రావు ,
రంగారెడ్డి జిల్లా డి ఎం అండ్ హెచ్ ఓ



మంద కృష్ణ మాదిగకు తెలంగాణ బీసీ జర్నలిస్ట్ ఫోరం అభినందలు

ఎస్సి వర్గీకరణ సాధకుడు, పద్మ శ్రీ అవార్డు గ్రహిత, మంద కృష్ణ మాదిగను తెలంగాణ బీసీ జర్నలిస్ట్ ఫోరం గౌరవ సలహా దారులు సీనియర్ జర్నలిస్టులు డాక్టర్ అంబటి సురేందర్ రాజు, కడెంపల్లి వేణుగోపాల్ గౌడ్, వర్కింగ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడలు మర్యాద పూర్వకంగా ఆదివారం ఆయన నివాసం లో పుష్ప గుచ్ఛం ఇచ్చి శాలువా తో అభినందలు తెలిపిన తెలిపారు. - దశ, హైదరాబాద్



అఖండ ఆరతి కార్యక్రమం ఆదివారం 107వ వారం అబ్దుల్లాపూర్ మెట్ మండలం బాటసింగారం లో స్థానిక ప్రజలు , యువకులు పాల్గొని విజయవంతం చేశారు

- దశ , అబ్దుల్లాపూర్ మెట్